# కర్నూలు । నంద్యాల వార్త

12 జూన్, 2023 సోమవారం పేజీలు 4


# ప్రయాణం నరకం..!

- కంకర వేశారు..తారు మరిచారు..
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు
- నిద్రవస్థలో ఆర్అండ్‌బి అధికారులు

**తుగ్గలి, జూన్ 11, ప్రభాతవార్త**

రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా మండల కేంద్రమైన తుగ్గలి ఎంపిడిఓ కార్యాలయం నందు తుగ్గలి నుండి పెరవలికి వెళ్లే రహదారిపై ప్యాచ్ వర్క్‌ల పనులు ఆర్అండ్‌బి అధికారులు చేపట్టారు. అయితే ఆ పనులు సుమారు 3నెలలకు పైగా తుగ్గలి నుండి తుగ్గలి రైల్వే స్టేషన్ క్రాస్ రోడ్డు వరకు సుమారు 2కి.మీల మేర కంకర పరచి వదిలేశారు. దీంతో అటువైపు వెళుతున్న ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. దీంతో ప్రయాణికులు ఆర్అండ్‌బి అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. హడావిడిగా ఆర్అండ్‌బి అధికారులు గుత్తేందారులతో దాదాపు 3నెలల క్రితం రోడ్డు పాడైపోయిన చోట యంత్రాలతో తొలగించి కంకర వేశారు కానీ తారును వేయడం ఎందుకు మరిచారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గం గుండా భారీ వాహనాలు వెళ్లే సమయం లో దుమ్ము,ధూళి కళ్లలో పడి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయంభయం తో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని తమ ప్రయాణం కొనసాగిస్తున్నామని ప్రయాణికులు, వాహనదారులు అధికారుల పై మండిపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు,అధికారులు స్పందించి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రయాణికులు, వాహనదారులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.





# నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం..!

- ఉదయం 7.30 గంటల నుంచి 11.30 వరకు పనివేళలు
- వడగాల్పులు తీవ్ర ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఈనెల 17 వరకు

**ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత ఎయిడెడ్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఈనెల 12 నుంచి ప్రారంభం అవుతున్నాయి. వేసవి సెలవుల అనంతరం తిరిగి పాఠశాలలు ప్రారంభం నేపథ్యంలో ప్రభుత్వం అనుహ్యంగా ఈనిర్ణయం తీసుకుంది. వడగాల్పులు, తీవ్ర ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఈనెల 17వ వరకు ఒంటిపూట బడులు నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అదేశాల మేరకు విద్యాశాఖ రాష్ట్ర కమిషనరు సురేష్‌కుమార్ ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారు.**

**నంద్యాల విద్య, జూన్ 11, ప్రభాతవార్త ః**

జిల్లాలోని అన్ని ఉదయం 7.30 గంటల నుంచి ప్రారంభమయ్యే పాఠశాలలు 11.30 వరకు తరగతులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఉదయం 8.30 గంటల నుంచి 9 గంటల మధ్య విద్యార్థులకు జగనన్న గోరుముద్దలో భాగంగా మధ్యాహ్నభోజన పథకంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాగిజావను విద్యార్థులకు సరఫరా చేయాలి. మధ్యాహ్నభోజనం 11.30 నుంచి విద్యార్థులకు భోజనం వడ్డించాలి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుంది. జూన్ 17 వరకు ఈ పాఠశాలలు 11.30 వరకే పనిచేయాల్సి ఉంటుంది. 18 తేది ఆదివారం అనంతరం 19వ తేది నుంచి రెగ్యులర్‌గా తరగతులు నిర్వహించబడతాయి. ఈరోజుల్లో ప్రధానోపాధ్యాయులు తరగతుల వారిగా ఉపాధ్యాయులకు స్టాఫ్ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేయాలి. జగనన్న విద్యాకానుక కిట్లు, తరగతుల వారిగా సిద్ధం చేసుకొని విద్యార్థులకు పంపిణి చేయాలి. వంటవారిచే ఎండిఎం పాత్రలు వంటగది పరిసరాలు పరిశుభ్రం చేయించాలి. నాడు నేడు పనులు పూర్తిచేయాలి. పాఠశాల అవరణం, తరగతి గదులను శుభ్రం చేయాలి. తరగతి గదుల గుమ్మాలక మామిడాకుల తోరణాలు, పూలదండలతో అలంకరించాలి. విద్యార్థులకు, తల్లిదండ్రులకు గ్రామపెద్దలకు విద్యాకమిటీ సభ్యులకు ఆహ్వాన ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలి. పాఠశాల మొత్తం అహ్లాదకర వాతావరణం ఉండే విధంగా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి. 12న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణి చేసిన తరువాత విద్యార్థులకు సరఫరా చేయాలి. గుడ్లు, చిక్కిలు, రాగిపిండి, బెల్లం పొడి, బియ్యం, గ్లాసులు సిద్ధంగా ఉంచుకోవాలి. హెచ్ఎం, ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు అందరు సమిష్టిగా పనిచేసి నేటి పాఠశాల వారోత్సవాన్ని పండుగ వాతావరణంలో ప్రారంభించాలని అధికారులు అదేశాలు జారీచేశారు.

# నేనింతే.. నాఇష్టం.. నాకు అనుమతి అవసరం లేదు..!

**ఇసుక దోపిడీలో పరమటూరు గ్రామంలో అధికార.. వైసీపీ నాయకుల ఇష్టా రాజ్యం**

**బండిఆత్మకూరు, జూన్ 11, ప్రభాతవార్త ః**

ఇటీవల కాలంలో వార్త పత్రికలో ఇసుక అక్రమ దందా విషయాన్ని వెలుగులోకి తేవడంతో పోలీసులు, రెవిన్యూ అధికారులను జేసిబిని, ట్రాక్టర్లను సీజ్ చేసిన సంఘటనలున్నాయి. ఆదివారం మండలంలోని పరమటూరు గ్రామంలో వైసీపీ నాయకుడు అధ్వర్యంలో కుందూలోని ఇసుకను జెసిబిలతో త్రవ్వి ట్రాక్టర్లతో అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయంపై ప్రభాతవార్త విలేఖరి ఫోటోలు తీశారు. దీంతో ఆ నాయకుడు ఫోటోలు తీసిన విలేఖరిపై చిందులు తొక్కారు. నా ఇష్టం, నాకు ఏవరి అనుమతి అవసరం లేదు, అధికారులతో సంబంధమేముంది, మీరేవరు ఫోటోలు తీయడానికి అంటూ ఫోన్‌లో నానా బూతు మాటలు మాట్లాడుతూ సభ్య సమాజం సిగ్గుపడే విధంగా మాట్లాడారు. కుందూనదిలో ఇసుక, మొరుసు తీయాలంటే సంబంధిత తహాశీల్దార్, ఇంజనీరింగ్ అధికారుల అనుమతి తప్పనిసరి అని నిబంధనలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి పేరుతో ఉన్న నన్నేప్రశ్నిస్తావా? అంటూ చిందులేయడం గమనార్హం. సోమవారం 20 ట్రాక్టర్లు పెట్టి రెండు జెసిబిలతో కుందూలోని ఇసుక, మొరుసు తవ్వుకుంటాను ఏవరు వచ్చి అపుతారో అపండిరా... అంటూ మద్యం మత్తులో ఫోన్‌లో మాట్లాడడం విశేషం. అధికారులు ఈవిషయంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి. బండిఆత్మకూరు తహాశీల్దార్ ఉమారాణి ప్రభాతవార్త వివరణ అడగ్గా మేం ఇసుక, మొరుసు కుందూనది నుంచి తొలుకోవడానికి ఎలాంటి అనుమతి ఏవరికి ఇవ్వలేదని తెలిపారు. కుందూ పరివాహక ప్రాంత ఈఈ తిరుమలేశ్వర్‌రెడ్డిని ప్రభాతవార్త వివరణ అడగ్గా మేం ఏవరికి అనుమతులు, పర్మిషన్లు ఇవ్వలేదని దీనిపై జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. బండి ఆత్మకూరు మండలంలో వైసీపీ నాయకులు ఇష్టా రాజ్యంగా వ్యవహారించడం, ఇసుక దోపిడీని ఇష్టారాజ్యంగా తరలించడంతో భవిష్యత్తులో పార్టీకి నష్టం కలిగే విధంగా వ్యవహారించడం రాజకీయ పరిశీలకులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈసంఘటనపై మండలస్థాయి అదికారులు, జిల్లాస్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి..





**నా ఊరు, నాఇష్టం, నేనింతే నేనేమి చెబితే అదే జరగాలి, నేనేవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు అనే అహాంకార దోరణితో ఓ వైసీపీ నాయకుడు మాట్లాడిన తీరు సమాజానికి అధికారుల ఊదాసీన వైఖరికి దర్పం పడుతుందని అనడానికి నిదర్శనంగా నిలుస్తుంది ఈ సంఘటన. నంద్యాల జిల్లాలో ప్రకృతి సంపదను కాపాడాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధ్వర్యంలో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికి బండిఆత్మకూరు మండలంలో ఇష్టారాజ్యంగా అధికార పార్టీ నాయకులు ఇసుకను కుందూ నది నుంచి అక్రమంగా తరలిస్తున్నారు.**

# మహానందీశ్వరుని సన్నిధిలో కర్నాటక హైకోర్టు.. న్యాయమూర్తి పూజలు

**మహానంది, జూన్ 11, ప్రభాతవార్త ః**

ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి ప్రభాకర్‌శర్మ దంపతులు వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలంకార మండపంలో వేదపండితుల ఆశీర్వ వచనం స్వామివార్లకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ఓ వెంకటేశ్వర్లు వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మ, డిప్యూటి తహాశీల్దార్ పిఓఎల్ఆర్ కామేశ్వర్‌రెడ్డి, ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తదితరులు ఉనా న్నరు.



# బాపురం గ్రామంలో జంట హత్యలు..!

- అత్త, భార్యను కడతేర్చిన అల్లుడు
- కేసు నమోదు చేసిన పోలీసులు

**మండలంలోని బాపురం గ్రామానికి చెందిన తలారి హనుమంతమ్మ, ఆమె కుమార్తె మహాదేవిలను అల్లుడు బోయ రమేష్ అతి కిరాతకంగా హతమార్చిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే..**

**కౌతాళం, జూన్11, ప్రభాతవార్త ;**

బాపురం గ్రామానికి చెందిన బోయ తలారి హనుమంతమ్మ (45), బాపురం గ్రామంలో తలారిగా పనిచేస్తుంది. ఆమెకు ఒక్కగానొక్క కుమార్తె మహాదేవి(25) బాపురం వలంటీర్‌గా పనిచేస్తుంది. గత ఐదు సంవత్సరాల క్రితం మహాదేవిని ఈర్లదిన్నె గ్రామానికి చెందిన దస్తగిరికి ఇచ్చి వివాహం చేశారు. వ్యక్తిగత కారణలతో కొంతకాలానికే వారు విడిపోయారు. మహాదేవి రెండో వివాహం కర్ణాటక రాష్ట్రం టెక్కలకోటకు చెందిన బోయ రమేష్‌తో గత నెల రోజులక్రితం హచ్చోళ్లి మఠంలో పెద్దలు వివాహం జరిపించారు. అయితే పెళ్లి అయ్యాక టెక్కలకోటలో ఉండాలని రమేష్ మహాదేవిని అడగగా గొడవ మొదలయ్యింది. తాను వలంటీర్‌గా బాపురంలో పనిచేస్తున్నాఉ ఇక్కడే కాపురం ఉండాలని ఆమె చెప్పగా, ఇరువురి మధ్య గొడవ పెద్దదయ్యింది. ఈనెల 9వ తేదీన రాత్రి గొడవ పడగా, బంధువులు సర్ది చెప్పి వెళ్లారు. అదేరోజు రాత్రి ఈ విషయంలో గొడవ పడి రమేష్ తన భార్య మహాదేవిని, అత్త హనుమంత్మని బలమైన వస్తువుతో తలలపై కొట్టి చంపాడు. శనివారం తలారి హనుమంతమ్మ అన్న అయిన అయ్యప్ప, ఆమె బంధువులు వారికి ఫోన్ చేయగా, ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండడంతో ఇంటికి చేరుకున్నారు. ఇంటి కిటికీలో నుంచి చూడగా ఇరువురు నేలమీద పడి ఉండడం చూసి తాళం పగలగొట్టి చూడగా హనుమంతమ్మ, మహాదేవి రక్తపు గాయాలతో పడి ఉన్నారు. ముద్దాయి రమేష్‌పై అనుమానంతో కౌతాళం పోలీసులకు హనుమంతమ్మ అన్న అయ్యప్ప ఫిర్యాదు చేశాడు. సంసారం పెట్టే విషయంలోనే ఇరువురి మధ్య గొడవ జరిగిందని ఫిర్యాదు చేయగా కౌతాళం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ముద్దాయిని త్వరలోనే అరెస్టు చేస్తామని చెప్పారు.



# మండలంలో.. కురిసిన భారీవర్షం..!

- ఇళ్ళలోకి చేరిన వర్షపునీరు
- కాలువలు లేకపోవడంతో రోడ్లపై ప్రవాహం
- ఇబ్బందులు పడిన కాలనీ వాసులు

**మంత్రాలయం, జూన్ 11, ప్రభాతవార్త:**

మంత్రాలయం మండలంలో ఆదివారం భారీవర్షం కురిసింది. సుమారు గంట సమయం పాటు ఈ భారీవర్షం కురిసింది. ముఖ్యంగా మండల పరిధిలోని మాధవరం, రాంపురం, కాచాపురం, మాలపల్లి, సింగరాజనహళ్ళి, వగరూరు, వి.తిమ్మాపురం, బూదూరు, సూగూరు, చిలకలడోణ, కల్లుదేవకుంట, చెట్నహళ్ళి గ్రామాల్లో ఈ వర్షం కురిసింది. ఈ భారీవర్షం కురవడంతో రైతులు పొలాల సేద్యాలకు సిద్ధమవుతున్నారు. అయితే ఈ భారీవర్షం కురవడ ంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలోని ఎస్‌సి కాలనీ వాసులు వర్షపునీరు ఇళ్ళలోకి రావడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాలనీలో డ్రైనేజీ కాలువలు నిర్మించకపోవడం, ఉన్న చిన్నపాటి కాలువలలో పూడికను తీయకపోవడంతో వర్షపునీరు రోడ్డపై ప్రవహించి నడవడానికి వీలులేకుండా పోయింది. గతంలో గ్రామ పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడ ం లేదని కాలనీ వాసులు తెలిపారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపై నీరు నిల్వవుండి పందులకు, దోమలకు ఆవాసాలుగా మారాయని కాలనీ వాసులు పేర్కొన్నారు. గుంతల్లో వర్షపునీరు ఉండడంతో ప్రజలు మలేరియా, డెంగ్యూ తదితర వైరల్ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్‌సి కాలనీలో డ్రైనేజీ కాలువలు నిర్మించి కాలనీ వాసులను వ్యాధులకు గురికాకుండా చూడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



# చిరుజల్లులతో.. వజ్రాల వేట..!

**మద్దికెర, జూన్ 11, ప్రభాతవార్త**

అదృష్టాన్ని పరీక్షించుకోవడం కోసం జిల్లా కాని జిల్లా రాష్ట్రం కాని రాష్ట్రాల నుంచి అనేక మంది ప్రజలు వారి కుటుంబ సభ్యులతో సహా వజ్రాల వేటలో మునిగి సాగుతున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పెరవలి, బసినేపల్లి, మదనంతపురం గ్రామాల్లో అనేకమంది తిష్ట వేసుకుని అక్కడ ఉండే పొలాల్లో వజ్రాల వేట కొనసాగిస్తున్నారు. గత వారంలో ఇదే ప్రాంతంలో రూ.2కోట్లు విలువ చేసే వజ్రం లభించిందని వివిధ చానళ్లలో రావడంతో అనేకమందికి ఆశ కలిగి ఇదే ప్రాంతాన్ని ఎంచుకుని వేట కొనసాగిస్తున్నారు. అయితే మరోపక్క వ్యవసాయం చేసుకునే రైతులకు వజ్రాల వేట ఎంతో ఆటంకంగా కలిగి పొలాలకి కాపలా కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.



# డోన్ ఆర్అండ్‌బి కాంపౌండ్‌లో అట్టహాసంగా.. ప్రభుత్వ అతిథిగృహాం ప్రారంభం

**-రూ.3 కోట్ల వ్యయంతోఅత్యాధునిక సదుపాయాలతో అతిథిగృహాంలో నాలుగుసూట్ల ఇన్స్పెక్షన్ బంగ్లా ఏర్పాటు...**



**డోన్, జూన్11, ప్రభాతవార్త**

డోన్ పట్టణంలోని ఆర్అండ్‌బి కాంపౌండ్‌లో ప్రభుత్వ అతిథిగృహాంను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదివారం అట్టహాసంగా ప్రారంభించారు. రూ. 3కోట్ల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో ఆ అతిథిగృహాంలో నాలుగుసూట్ల ఇన్స్పెక్షన్ బంగ్లా ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాటా ్లడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మీట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీరాములు, కర్నూలు జిలా ్లపరిషత్ ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, రవాణా రహదారులు భవనాల శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న, నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన, నంద్యాల, కర్నూలు జిల్లాల ఎస్పీలు రఘు వీరారెడ్డి, క్రిష్ణకాంత్, మునిసిపల్ వైస్ ఛైర్మెన్‌లు కొట్రికె హరికిషన్, జాకీర్‌హుస్సేన్, డోన్ సింగిల్ విండో అధ్యక్షులు తిరుమలరెడ్డి, ఈడిగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ టిఈ. కేశవయ్యగౌడ్, మునిసిపల్ కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, ఆర్ట్ రమణ, మహేశ్వరరెడ్డి, జనార్ధన్, అశోక, వైసిపి నాయకులు పోస్టు ప్రసాద్, కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి, సిద్దనగట్టు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన పార్టీల నుంచి పోటీలోకి సిద్ధం.. సంసిద్ధం..!

- నేడు పుట్టినరోజు సందర్బంగా రాజకీయ అరంగ్రేటం..
- నన్ను ఆశీర్వదించండి ఆదోని ప్రజల కాంక్ష,ఆకాంక్షలను తీరుస్తానంటున్న.. ఏసి శ్రీకాంత్‌రెడ్డి

**ఆదోని, జూన్ 11, ప్రభాతవార్త**

గత ఏడాది నా పుట్టినరోజు సందర్బంగా ప్రజా సమస్యలను పట్టణ, గ్రామీణ ప్రాంతంలో తెలుసుకునే దిశగా ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేరి ప్రజా సమస్యలను నా గళంతో కేంద్ర, రాష్ట్ర అధిష్టానాలకు తెలిసేలా చేసి రాయలసీమ సాగు, తాగునీరుపై పోరాడానన్నారు. ఈ పుట్టిన రోజు సందర్బంగా రాజకీయ రణరంగంలో మీ ముందుకు వస్తున్నానని గత 20ఏళ్లుగా ప్రజలతో ఉంటూ, ప్రజా సమస్యలు తెలుసు కుంటు పారిశ్రామిక వేత్తగా, రాజకీయ నాయ కుడిగా సుపరిచితుడైన నేను ఆదోని ప్రజలకు ఏదో చేయాలనే వెలతి నాలో ఉందన్నారు. అందుకే నా పుట్టిన రోజు సందర్బంగా బరిలో దిగుతున్నానన్నారు. దివంగత నేత వైఎస్ మరణానంతరం తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆదోని నియోజక వర్గానికి కాంగ్రెస్ పార్టీ తరుపున కోకన్వినర్‌గా సేవలందించానన్నారు. ఆదోని 30-40ఏళ్ల రాజకీయంపై ప్రజలు విసుగు చెందడంతో ఆదోని అభివృద్ధికై రాజకీయ అరంగ్రేటం చేయాలని పత్తికొండ పర్యటనలో నాయకులను కూడా కలవడం జరిగిందన్నారు. సోమవారం నా పుట్టినరోజు సందర్బంగా ఆదోని ప్రజానీకానికి రాజకీయ ప్రకటన చేస్తానని హామీ ఇచ్చారు. కొత్తనీరు కోసం ఆదోని ప్రజల నాడి, నాంది తరపున నా పుట్టినరోజు సందర్బంగా రక్తదానం, అనాథలకు అన్నదానం, నమ్మినవారికి నమ్ముకున్న వారికి అనేక సేవలు, హామీలతో మీ ముందుకు

**ప్రధాన పార్టీల నుంచి పోటీకి సిద్దం.. సంసిద్ధం అంటున్న మూడో వ్యక్తి. నన్ను ఆశీర్వదించండి ఆదోని ప్రజల కాంక్ష, ఆకాంక్షలను తీరుస్తానం టున్న ఏసి శ్రీకాంత్‌రెడ్డి. ఆదివారం తన స్వగృహం లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ దివంగతనేత వైఎస్ హయాంలో 2004లో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎంపిపిగా గెలిచి అప్పటి నుండి ఆదోని ప్రజానీకానికి సుపరిచితుడిగా ఉన్నానన్నారు.**



ఆదోని శాసనసభ పోటీ బరిలో మూడో వ్యక్తిగా ప్రధాన పార్టీల నుండి అంతర్గత ఒప్పందం చేసుకున్నానన్నారు. ఇప్పటికే పార్టీలకు సంబంధించిన బడా బడా నేతలతో మంతనాలు పూర్తి చేశానని, గత 30,40ఏళ్ల ఆదోని స్థితిగతులపై అధిష్టానాలకు సమగ్ర సమాచారం చేరవేశానని, టికెట్ ఏ పార్టీ నుండి వచ్చినా సరే..ఆదోని కొత్తనీరు కోరుకుంటుందన్నారు. నాకు అవకాశం ఇస్తే గెలుపు జెండాతో మీ ముందు నిలబడతానని హామీ ఇచ్చారు. నన్ను నమ్మండి ఆదోని ప్రజల కాంక్ష, ఆకాంక్షలు నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. గ్రౌండ్‌లెవల్‌లో అన్ని పార్టీలకు సంబంధించి సర్వేలు కూడా పూర్తి చేశానని త్వరలో ఓ ప్రధాన పార్టీ నుంచి అధికారిక ప్రకటన వస్తుందన్నారు. ఇవ్వలేకపోతే రెబల్‌గా నిలబడి, తలబడి, కలబడి అధిష్టానాలకు సవాల్‌గా నిలబడతానన్నారు. గెలుపో.. ఓటమో.. తరువాత.. ఓట్లు చీల్చి మరి గెలిచే వారిని ఓడగొట్టి తీరుతానని తెలిపారు. ఇదిలావుండగా మూడోవ్యక్తి రాజకీయ అరంగ్రేటం చేస్తున్నాడని తెలిసి ఆయా పార్టీల నేతలకు, నాయకులకు మింగుడుపడని దిశగా ఉంది. ఆదోని రాజకీయం వారం రోజులుగా వేసవి భానుడి వేడి కన్నా భగభగ మండుతూ ఉక్కపోతతో ఆయా పార్టీల నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆదోని ప్రజలు, రాజకీయ విశ్లేషకులు గుసగుసలాడుకుంటున్నారు. 2024లో శ్రీకాంత్‌రెడ్డి రాజకీయ పండితులను, ప్రత్యర్థులను కాదని ఆయనే ఏ పద్మవ్యూహం రచిస్తాడో..? ఉందిగా సామెత బల్లు ఓటలవుతాయో.. ఓడలు బల్లవుతాయో..? ఆదోని ప్రజలు, పాఠకులు వేచిచూడవలసిందే మరి..?

# ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రత్యేక్ష పోరు



**ఆదోని, జూన్ 11, ప్రభాతవార్త**

అనేక దశాబ్దాల నుండి ప్రజలు ఎదుర్కొంటున్న సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అన్నారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో మండల సహాయ కార్యదర్శి బి నర్సప్ప అధ్యక్షతన మండల సమితి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కె అజయ్‌బాబు, ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె లక్ష్మిరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ సుదర్శన్, జిల్లా సమితి సభ్యులు వీరేష్, బసాపురం గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ పట్టణ సమగ్ర అభివృద్ధి మరియు మూతబడిన పరిశ్రమలు తెరిపించాలని, కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దేవనకొండ మండలంలో హంద్రీనీవా ప్రధాన కాలువల ద్వారా చెరువులకు నీరు నింపాలన్నారు. ఆయకట్టు స్థిరీకరణ పనులు, పిల్ల కాలువల పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కోడుమూరు నియోజకవర్గంలో గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించాలని కోరారు. వేదావతి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని, 8టిఎంసిల సామర్థ్యంతో నిర్మించాలని, వేదావతి ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీరు అందించాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల సమితి సభ్యుల సమక్షంలో ఆదోని సిపిఐ మండల కార్యదర్శిగా కల్లుబావి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్షులు మదిరె ఎల్లప్ప, కొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ హనుమంతు, గంగన్న, ఈరన్నగౌడ్, భీమప్ప, చిన్న నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి గ్రంథాలయంలో ముగిసిన సమ్మర్ క్యాంప్

**వెల్దుర్తి, జూన్11, ప్రభాతవార్త :** వెల్దుర్తి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి కవితబాయి ఆధ్వర్యంలో గత నెల రోజులుగా వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి గ్రంథాలయ కమిటీ ఛైర్మన్ తిరివీధి సాయిప్రసాద్, హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. వాటిలో గెలుపొందిన వారికి సాయిప్రసాద్ గ్రంథాలయాధికారిణి, హెల్పింగ్‌హ్యాండ్స్‌తో కలిసి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఈ శిక్షణ శిబిరాన్ని నిరంతరంగా కొనసాగించిన గ్రంథాలయాధికారిణి కవితబాయిని, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు హరిసింహానాయుడు గ్రంథాలయంలో జరిగే కార్యక్రమాలు బాగా జరిగేలా సహకరించడం పట్ల సాయిప్రసాద్ వారిని అభినందించారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో ఆటలకు ప్రాధాన్యత ఇవ్వకుండా గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానంతో పాటు సృజనాత్మకత, సామాజిక విలువలు, పెద్దలను గౌరవించడం లాంటి ఎన్నో విషయాలను కవితబాయి నేర్పారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు, చిన్నారులు అర్షద్, ఆర్‌హాన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింట్లో ఆణిముత్యం..

**– ఏపి ఆర్‌డిసి ఎంట్రన్స్ టెస్ట్‌లో ఎల్లార్తి విద్యార్థికి 25వ ర్యాంకు**



**హొళగుంద, జూన్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామానికి చెందిన ఓ పేద దళిత కుటుంబానికి చెందిన మాల ఉలిగెమ్మ, మాల వీరేష్‌ల మొదటి కుమారుడు మాల తిక్కస్వామి ఏపి ఆర్‌డిసి ఎంట్రన్స్ టెస్ట్‌లో స్టేట్ 25వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా ఆదివారం తల్లి ఉలిగెమ్మ మాట్లాడుతూ గత ఐదేళ్ల క్రితం తన భర్త వీరేష్ మరణించడం జరిగిందన్నారు. అయితే ఎన్నో బాధలు భరిస్తూ భర్త కోరిక మేరకు పేదరికంలో ఎంత కష్టమైన సరే తన రెండో కుమారుడు ఎల్లార్తి శేషగిరిని తన తోడుగా పెట్టుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. భర్త కోరిక మేరకు ఇద్దరు కుమారులను బాగా చదివిస్తున్నానన్నారు. మొదటి కుమారుడు మాల తిక్కస్వామి ఏపి ఆర్‌డిసి ఎంట్రన్స్ టెస్ట్‌లో 25వ ర్యాంకు చాలా సంతోషంగా ఉందన్నారు. భర్త కల కోసం కుటుంబం గౌరవం కోసం ఈ సమాజానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలనే తపనతో పెద్దకొడుకును యూనివర్సిటీ స్థాయిలో చదివిస్తున్నానని చిన్న కుమారుడిని మంచి స్థాయిలో చూడాలనే ఆశతో రెండేళ్ల క్రితం టిటిడి దేవస్థానం సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉన్నత విద్య కోసం ఏపి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో స్టేట్ ఎంట్రన్స్ టెస్ట్ రాయించానని అయితే శనివారం వెలువడిన ఫలితాల్లో తన కొడుకు మాల తిక్కస్వామికి స్టేట్ 25వ ర్యాంకు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఈ విద్యార్థికి కుటుంబ సభ్యులు, గ్రామపెద్దలు, స్నేహితులు అభినందనలు తెలిపారు. గ్రామాల నుండి ఆణిముత్యాలు పుడతారని ఆమె అన్నారు. ప్రతివిద్యార్థి బాగా చదివి ఉన్నతశిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## నేడు వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం

**నంద్యాల, జూన్ 11, ప్రభాతవార్త:** ప్రజల నంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం పట్టణంలోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సమూన్ ఆదివారం తెలిపారు. స్పందన కార్యక్రమానికి ఉదయం 9.30 గంటలకు జిల్లా అధికారులందరు హాజరు కావాలని కలెక్టరు తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో కూడ యధాతదంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. స్పందన కార్యక్రమంలో గత వారం నుంచి వినూత్న రీతిలో ప్రత్యేక చర్యలు చేపట్టామని ఇందకు అనుగుణంగా అధికారులు వ్యవహారించాలని ఆయన అదేశించారు.

## శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మహిళకు ఆర్థిక సహాయం



**బనగానపల్లె, జూన్11, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నొస్సం గ్రామానికి చెందిన కుమ్మరి మహేశ్వరి అనే మహిళకు ఆర్థిక సహాయం అందజేశారు. వివరాల మేరకు నొస్సం గ్రామానికి చెందిన సాయి సేవకులు కుమ్మరి మహేశ్వరి నంద్యాల సమీపంలోని సాంబవరం మెయిన్ హైవే రోడ్డు దగ్గర ఉన్న మోక్షసాయి పవిత్రోత్సవాల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. సేవ కార్యక్రమంలో చేస్తున్న సందర్భంలో అకస్మాత్తుగా మెట్ల పై నుండి కింద పడి వెన్నుముక విరిగి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె నియోజకవర్గ శాలివాహన సంఘం సభ్యులు నొస్సం గ్రామానికి చేరుకుని కుమ్మరి మహేశ్వరికి రూ.11వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్, శివరాం, నాగరాజు, చిన్నయ్య, మహేష్, రఘురాముడు, బాబయ్య, వెంకటసుబ్బయ్య, గుర్రప్ప, జ్యోతిశ్వరుడు, నాగభూషణం, శివరామకిట్టు, గోవిందిన్నె సుబ్బయ్య పాల్గొన్నారు.

## వీఆర్ఏ మృతి



**చాగలమర్రి, జూన్11, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణ వీఆర్ఏ పెద్ద దస్తగిరి(56)అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వీఆర్‌లు శ్రీనివాసులు, మదన్, విశ్వనాథ్, మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులు అబ్దుల్ గఫార్‌లు పెద్ద దస్తగిరి మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వ సహాయం కింద రూ.25వేల నగదును అందజేశారు. వీఆర్ఏలు ఆనంద్, వేణు, నరసింహా, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం



**ఆదోని రూరల్, జూన్ 11, ప్రభాతవార్త**

ఆదోని-రాయచూర్ రోడ్డులో బాట మారెమ్మ గుడి వద్ద ఆదివారం వాహనాల తనిఖీ చేస్తుండగా కర్ణాటక మద్యం పట్టుబడిందని ఇంచార్జ ఇస్వి ఎస్ఐ పిహెచ్ పీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పరి మండలం ములుగుందం గ్రామానికి చెందిన విజయ్, సాయిపోగు చంటి అనే వ్యక్తులు తమ మోటార్ సైకిల్‌పై కర్ణాటక రాష్ట్రానికి చెందిన 93టెట్రా ప్యాకెట్లను తీసుకొస్తుండగా వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 93టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని మోటార్ సైకిల్ సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ రైడ్ నందు హెడ్‌కానిస్టేబుల్ రామయ్య, పిసిలు అశోక్, షరీఫ్, నీలకంఠలు పాల్గొనా న్నరు.

## ముగిసిన వేసివి విజ్ఞాన శిబిరం

**ఎమ్మిగనూరు జూన్ 11 ప్రభాతవార్త :**

వేసవి విజ్ఞాన శిబిరం అత్యంత వైభవంగా ఘనంగా పిల్లలు పెద్దలు ముఖ్య అతిథులతో ఆహ్లాదరకమైన వాతావరణంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీఆర్వో జ్యోతి, జూనియర్ లెక్చరర్ రంగన్న, డాక్టర్ రాఘవేంద్ర, గ్రంథాలయ సభ్యురాలు పుష్ప హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుర్థులకు సమ్మర్ క్యాంప్ వినియోగం గురించి తెలియపరుస్తూ, విద్యార్థులు ఉన్నంతమైన విద్యను అభ్యసించాలని కోరారు. విద్యార్థులకు దేశాలలో గ్రంథాలయ వినియోగం గురించి తెలియజేశారు. వారంలో ఒక సారి కచ్చితంగా గ్రంథాలయ వినియోగించుకోని తెలియజేశారు. ఈ సమ్మర్ క్యాంప్ ఎలా వినియోగించుకొవాలని కొంతమంది విద్యార్థులు తమ తమ భావాలను వ్యక్తిపరిచారు. విద్యార్థులు గ్రంథాలయానికి వారి యొక్క కృతజ్ఞతను సరస్వతి మాత పటాన్ని బహుకరించారు, ఈకార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన ఏపి మోడల్‌స్కూల్ 6వతరగతి ప్రవేశపరీక్ష

**– ప్రిన్సిపాల్ సుజన**



**పగిడ్యాల, జూన్ 11, ప్రభాతవార్త :** ఏపి మోడల్ స్కూల్ పగిడ్యాలలో అదివారం 6వ తరగతిలో చేరేందుకు నిర్వహించిన ప్రవేశపరీక్ష ప్రశాంతంగా జరినట్లు ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని మండల విద్యాశాఖాధికారి సుభాన్ తనిఖీ చేశారు. పరీక్షాకేంద్రం వద్ద ఎస్ఐ కృష్ణుడు అధ్వర్యంలో పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుజన మాట్లాడుతూ ప్రవేశరీక్షకు 86మంది విద్యార్థులు హాజరుకావవల సివుండగా 75మంది మాత్రమే విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 11 మంది విద్యార్థులు ప్రవేశపరీక్షకు గైర్హాజరయ్యారన్నారు. ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ సుజన తెలిపారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ




**కల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలోని నంద్యాల చెక్‌పోస్టు దగ్గరలోఉన్న దేవి ఫంక్షన్ హాల్లో చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ మహానాడు కార్యక్రమంలో మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి మినీ మ్యానిఫెస్టో విడుదల చేయడం జరిగింది. ఈమ్యానిఫెస్టోలో అన్నదాత, మహాశక్తి, ఇంటింటికి నీరు. పూర్ టు రీచ్, యువగళం, బిసిలకు రక్షణ చట్టం అని మేనిఫెస్టో విడుదల చేయడం చాల సంతోషంగా ఉందని అందుకే మన రాష్ట్ర ప్రజలు అలోచించి వచ్చే ఎన్నికల్లో మన భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి పల్లెలోను ప్రతి మండలాలాల్లోను ప్రజల్లోకి ఈ మినీఫెస్టోను వివరించి తీసుకుపోవాల్సిందిగా మండల ఇంచార్జిలకు దంపతులు సూచించారు. అలాగే ఈ మ్యానిఫెస్టో వైసీపీ నాయకుల గుండెల్లో గుబులు పుట్టించేలా ఉందన్నారు. మండలాల ఇంచార్జిలు, పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ల నియామకం

**మద్దికెర, జూన్ 11, ప్రభాతవార్త :** మద్దికెర మండల పరిధిలోని బురుజుల గ్రామానికి చెందిన పులికొండ మాదిగను మరియు రామ్‌కొండ వెంకటేశ్వర్లు మాదిగను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఎంపిక చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ బురుజుల పులికొండ మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎదిగేలా నా వెంటనే ఉండి ప్రోత్సహించిన వ్యవస్థాపక అధ్యక్షులుకి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. భవిష్యత్తులో మాదిగల హక్కుల పరిరక్షణ కొరకు ప్రాణత్యాగానికైనా సిద్ధమన్నారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ స్థాపించి 29సం॥లు కావస్తున్న నేపథ్యంలో విజయవాడ నగరంలో జాగృతి సభ జరగబోతుందని ఈ సభకు లక్షలాది మంది మాదిగలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కమిటీ ఎంపికలో భాగంగా కర్నూలు జిల్లా ఇంచార్జ్‌గా రవికుమార్ మాదిగను ఎంపిక చేయడం జరిగిందన్నారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



**పత్తికొండ, జూన్ 11, ప్రభాతవార్త :** గత నెల నుండి దాదాపు 35 నెలరోజుల పాటు జరిగిన వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారం ముగిసినట్లు గ్రంధాలయ అధికారి రామ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యాధికారి మస్తాన్ బడి హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలను వినియోగించుకోవడం వల్ల విజ్ఞానం పెరిగి పెద్దపెద్ద ఉద్యోగాలు రావడం మరియు ఉన్నత పదవులు అలంకరించడం జరుగుతుందన్నారు. మంచి పుస్తకాలు మించిన మిత్రులు లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిమెంట్రీ స్కూల్ హెచ్‌ఎం ఖాసీంసాబ్, ఉపాధ్యాయులు షేక్ మహబూబ్ భాషా, సెయింట్ జోసెఫ్ స్కూల్ డ్రాయింగ్ మాస్టర్ చిన్నారావు, షేక్ చిన్న మహబూబ్, పిరమిడ్ ఉపన్యాసకులు చింత సురేష్, ప్రభుత్వ బాలికల పాఠశాల లైబ్రరీ అసిస్టెంట్ అమీనాభిలు హాజరయ్యారు. అనంతరం ఈ సమ్మర్ క్యాంపులో వివిధ పోటీల్లో పాల్గొని విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసపత్రాలు అందచేశారు.

## చదరంగం క్రీడ మేధస్సును పెంచుతుంది

**– రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో తిరుపతి, గుంటూరు జట్లు విజేతలు**



**నంద్యాల, జూన్ 11, ప్రభాతవార్త :** చిన్నతనం నుంచే చదరంగం క్రీడ అడడం మూలంగా వారిలో మేధస్సుతో పాటు జ్ఞానం, ఉల్లాస తనం, ఉత్సాహంగా జీవితం నడుస్తుందని ఆ పోటీల్లో గెలుపోటములు సహజంగా తీసుకోవాలని నిర్వాహకులు రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డా.జి. రామకృష్ణారెడ్డి, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ, చెస్ అసోసియేషన్ ప్రసిడెంట్ వివి శర్మ, శాంతినికేతన్ విద్యాసంస్థల అధిపతి సుధాకర్‌లు పేర్కొన్నారు. ఆదివారం ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్వర్యంలో రాష్ట్రస్థాయి 19 సంవత్సరాలలోపు ఓపెన్ ఫీడే రేటింగ్ చదరంగం పోటీలు విజయవంతంగా ముగిశాయి. రాష్ట్రం నుంచి కొన్ని జట్లు పాల్గొనగా వాటిలో తిరుపతికి చెందిన విశాల్ చౌదరి ప్రథమస్థానం సంపాదించగా, గుంటూరుకు చెందిన ధృవేష్ ద్వితీయస్థానం సంపాదించగా కోనసీమ జిల్లా సాత్విక్ తృతీయస్థానం లభించంగా గుంటూరుకు చెందిన స్నేహిల్ 4వ స్థానం సంపాదించారు. వివిధ వయస్సు క్యాటగిరిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు, నగదు బహుమతులు అందించారు. ఈసందరభ్ంగా వారు మాట్లాడుతూ చదరంగం క్రీడ జీవితంలో మంచి చెడు విలువలను గురించి తెలుపుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ చైర్మన్ కశెట్టి చంద్రశేఖర్, రామసుబ్బారెడ్డి, రత్నకుమార్‌లతోపాటు ఆర్బీటర్లు ఇమాం, నాగశ్రీనిష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



**ఆళ్లగడ్డ, జూన్ 11, ప్రభాతవార్త :** ఆళ్లగడ్డలోని శాఖా గ్రంధాలయంలో మే నుండి వేసవి విజ్ఞానశిబిర కార్యక్రమం ఆదివారం నాటికి ఘనంగా ముగిసింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.సుజాత పాల్గొన్నారు. ఈసందరభ్ంగా ఆమె మాట్లాడుతూ పుస్తక పఠనం అలవాటు చేసుకుంటేనే మానసిక ప్రశాంతతో పాటు మంచి విజ్ఞానం అందుతుందని బుక్ రీడర్, బికం ఏ లీడర్ అనే అంశాన్ని ప్రతిఒక్కరు గుర్తించుకోవాలని ఆమె అన్నారు. గ్రంధాలయ అధికారి అరుణ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థిని విద్యార్థులకు ఈకార్యక్రమంలో భాగంగా ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు, వకృత్వపు పోటీలు, డ్రాయింగ్ లాంటివి 6 తరగతి నుంచి 10 తరగతి విద్యార్థుల వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించామన్నారు.

## అన్యాయాన్ని ధైర్యంగా చెప్పడమే న్యూస్ అంటే

**– జిల్లాలో నూతనంగా జి-9 ఛానల్ ఏర్పాటు**

**నంద్యాల, జూన్ 11, ప్రభాతవార్త :** సమకాలిన రాజకీయాలపై సమగ్ర విశ్లేషణతో జర్నలిజం రంగంలో జి-9 న్యూస్ మీడియా నిజాన్ని నిర్భయంగా చూపిస్తుందని న్యూస్ ఛానల్ ఎండి దొండ్లవాగు భవ్య పేర్కొనా న్నరు. జిల్లా కేంద్రమైన నంద్యాల్లో జి-9 ఛానల్ ఏపీ బ్యూరో చీఫ్ రాజేంద్రప్రసాద్, జిల్లా ఇంచార్జీ నాగమణి ప్రతినిధులు, సత్యం గణేష్‌లు పాల్గొన్నారు. ఈసందరభ్ంగా ఎండి మాట్లాడుతూ సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉండే వార్తలు అవసరమని అన్యాయాన్ని ధైర్యంగా చెప్పడం, నిజాన్ని నిర్భయంగా చూపడం, ఉన్నది ఉన్నట్లుగా చెప్పడమే జి-9 యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రజాధరణే లక్ష్యంగా ఈ ఛానల్ అడుగులు వేస్తుందన్నారు. రాజకీయ సామాజిక, ఆర్థిక గ్రామీణ అన్నివర్గాల అంశాలను నిష్పక్షపాతంగా మంచి చెడులను ఎత్తిచూపడమే మా జి-9 ఎజెండా అని పేర్కొన్నారు. రాయలసీమలో నూతన కార్యాలయాన్ని నంద్యాల్లో మొట్టమొదటి సారిగా మున్సిపల్ కార్యాలయం పక్కన ప్రారంభించామని తెలిపారు. సమావేశంలో ఛానల్

## గార్గేయపురంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



**కర్నూలు రూరల్, జూన్ 11, ప్రభాతవార్త :** మండలంలోని గార్గేయపురం గ్రామంలోని గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. గత నెల మొదటి వారం నుండి జూన్ నెల 11వ తేదీ వరకు గార్గేయపురం గ్రామంలోని గ్రంథాలయంలో లైబ్రేరియన్ జ్యోతిబాయ్ ఆధ్వర్యంలో దాదాపు ప్రతిరోజు 30మంది విద్యార్థులకు తక్కువగా కాకుండ వేసవి విజ్ఞాన శిబిరంలో అనేక ఆటలు, పాటలు, బుక్ రీడింగ్, షటిల్, లూడా, స్కిప్పింగ్, చెస్ మొదలైన వివిధ రకాల ఆటపాటలతో విద్యార్థులు ఎన్నో నేర్చుకున్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందచేయడానికి ముఖ్యఅతిథులుగా గార్గేయపురం వైసిపి సీనియర్ నాయకులు ఆర్ ఏసేపు, సచివాలయ కన్వీనర్ టి సురేష్‌లు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రామపెద్ద, వైసిపి సీనియర్ నాయకులు ఏసేపు వేసవి విజ్ఞాన శిబిరం ద్వారా గ్రామంలోని బాల, బాలికలు ఎన్నో ఆటలు నేర్చుకున్నారన్నారు. ముఖ్యంగా చిత్రలేఖనంలో వారు ఎన్నెన్నో బొమ్మలు వేశారని ఇలాంటి కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించడం వలన చిన్నారులకు ఆటపాటల్లో నైపుణ్యం పెరిగి వారు భవిష్యత్తులో వారికి ఇష్టమైన రంగాల్లో రాణిస్తారని ఆయన అన్నారు. సచివాలయ కన్వీనర్ టి స ఉరేష్ మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో చిన్నారులు ఎక్కువగా సెల్‌ఫోన్‌లో గేమ్‌లపైన ఆసక్తి కనబరుస్తున్నారని వాటికి భిన్నంగా ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. వేసవి సెలవుల్లో పిల్లలు మానసిక ఉల్లాసం, వారి నైపుణ్యాలు మెరుగుపరచుకోవడం కోసం ఈ కార్యక్రమాలన్నీ ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు చైతన్యవంతం కావాలి

**– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య**

**పత్తికొండ, జూన్ 11, ప్రభాతవార్త :** సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు చేసేందుకు మహిళలు చైతన్యవంతం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవన్‌లో ఏపి మహిళా సమాఖ్య, అఖీల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో వంటగ్యాస్ సిలిండర్లపై డెలివరీ చార్జీల దోపిడీని అరికట్టాలని కోరుతూ ఏఐవైఎఫ్ తాలుక అధ్యక్షులు పెద్దయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు సరోజల అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహిళా సదస్సులో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక సామాన్య ప్రజలపై విపరీతమైన భారాలు మోపుతూ నిత్యావసర వస్తువుల ధరలను అమాంతం పెంచేశారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో రూ.400లు ఉండే గ్యాస్ సిలిండర్ ధర మోడీ ప్రభుత్వంలో రూ.1150లు చేరుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చాలదన్నట్లు స్థానికంగా గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు డోర్ డెలివరీ పేరుతో అదనంగా రూ.50ల నుండి రూ.150లు వసూలు చేస్తూ మహిళలపై ఆర్థిక భారం మోపుతున్నారన్నారు. మహిళలు చైతన్యం కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ తాలుక కార్యదర్శి హనుమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్, సురేంద్రకుమార్, కారన్న, కృష్ణయ్య, ప్రజా సంఘాల నాయకులు నెట్టికంటయ్య, గుండు భాష, అల్తాఫ్, రవి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్డీటి సెట్‌లో మెర్సి స్ఫూర్తి విజయకేతనం



**మద్దికెర, జూన్ 11, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన మద్దికెరలోని హరిజనవాడకు చెందిన చెరువు ఆనంద్, దీనమ్మల ద్వితీయ పుత్రిక మెర్సి స్ఫూర్తి ఆర్డిటి సెట్‌లో విజయకేతనం ఎగురవేసింది. ఆర్‌డిటి స్వచ్ఛంధ సంస్థ సెట్‌లో ఎంపికైన విద్యార్థినికి 6సం॥ల పాటు వివిధ కార్పొరేట్ కాలేజీలలో విద్యార్థినికి ఇష్టమైన కాలేజీలో చదువుకునేందుకు అవకాశం కల్పించి వారి భవిష్యత్తు తరాలకు బాటు వేస్తుంది. మండలంలో మెరిసి స్ఫూర్తి మాత్రమే ఎంపిక కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు



**హొళగుంద, జూన్ 11, ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు మల్లప్ప స్వామి, మహేష్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. బళ్లారికి చెందిన మహిళా భక్తురాలు ప్రతి మెట్టుకు బండారు, కుంకుమ అంటిస్తూ గిరిపైకి మోకాళ్లపై ఎక్కారు. భక్తుడు సాష్టాంగ నమస్కారం చేస్తూ గిరిపైకి ఎక్కాడు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



**గడివేముల, జూన్11, ప్రభాతవార్త ;** స్థానిక గ్రంథాలయం శాఖలో గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మే 8వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించబడుతున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఆదివారంనాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయం విజ్ఞానానికి నిలయమని, గ్రంథాలయాలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే గ్రంథాలయూలల సేవలను విస్తృతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే డిజిటల్ లైబ్రరీలు తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే రాజరాజేశ్వరి హైస్కూల్ హెచ్‌ఎం రామేశ్వరరావు మాట్లాడుతూ రోజూ పుస్తక పఠనం వల్ల ఆలోచించే శక్తి పెరగడంతో పాటు మంచి ఆలోచనలతో మంచి నిర్ణయాలు తీసుకుని మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. కాలం చాలా విలువైనదని, కావునా సమయం వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. సింగిల్ విండో చైర్మన్ పి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల్లో లభించే మహానీయుల జీవిత చరిత్రలను చదవడం ద్వారా జీవితంలో ఎదిగేందుకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. అనంతరం సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, రాజరాజేశ్వరి పాఠశాల హెచ్‌ఎం రామేశ్వరరావు, సింగిల్‌విండో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, బొల్లవరం రాంభూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ బాలచెన్ని, గ్రామప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిట్‌నెస్ లేకుండ బస్సుల రాకపోకలు సాగిస్తే కఠిన చర్యలు

**– పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి**



**తుగ్గలి, జూన్ 11,ప్రభాతవార్త :** ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు ఫిట్‌నెస్ లేకుండ రాకపోకలు కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవని పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి,ఎస్ఐ మల్లికార్జునలు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని ప్రైవేటు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు,డ్రైవర్లను స్టేషన్‌కు పిలిపించి రహదారి భద్రతపై అవగాహన ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మోటారు వాహన చట్టం ప్రకారం బస్సు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్,ఇన్సూరెన్స్,ఫిట్‌నెస్ సర్టిఫికేట్,పర్మిట్ పన్ను చెల్లింపు రశీదు,పొల్యూషన్ అండ్ కంట్రోల్ సర్టిఫికేట్‌తో పాటు డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని డ్రైవర్ ఫోటోను తప్పనిసరిగా బస్సులో ఏర్పాటు చేయాలన్నారు. బస్సు అద్దాలకు గ్రిడ్ అమర్చాలని చిన్నారులు ఎక్కేందుకు వీలుగా మెట్లను కింద వరకు ఏర్పాటు చేయాలన్నారు. డ్రైవర్లకు 5సం॥ల అనుభవం కలిగి ఉండి 60సం॥ల వయసు మించరాదన్నారు. డ్రైవర్లకు పాఠశాల యాజమాన్యం 3నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పట్టికను నిర్వహించాలన్నారు. డ్రైవర్ల లైసెన్సును స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా తనిఖీ చేయాలని, డ్రైవర్ యొక్క వివరాలను పేరెంట్స్ కమిటీకి అప్పగించాలన్నారు. బస్సులో పరిమిత సీటింగ్ కెపాసిటీ కంటే ఎక్కువమంది విద్యార్థులను బస్సులో ఎక్కించరాదన్నారు. ప్రతి బస్సుకు ఎడమవైపు వెనక పాఠశాల పేరు,చిరునామా,ఫోన్ నంబర్లు రాయాలన్నారు. బస్సులో అత్యవసర ద్వారాలు,ప్రథమ చికిత్స పెట్టెలో మందులు ఉండాలన్నారు. అలాగే సైడ్ అద్దాలు ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థులు బస్సులు ఎక్కేటప్పుడు.. దిగేటప్పుడు..అటెండర్ దగ్గర నిలబడి సురక్షితంగా దిగేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అటెండర్ బస్సు వాహనం నడపడానికి అనుమతించరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల యాజమాన్యాలు,డ్రైవర్లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెలిగనూరు వద్ద వరద కాలువను నిర్మించాలి

**; టీడీపీ ఇన్‌చార్జి**



**కౌతాళం, జూన్11, ప్రభాతవార్త ;** మెలిగనూరు గ్రామం వద్ద తుంగభద్ర నది నుంచి వరద కాలువను నిర్మించాలని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద కాలువను నిర్మిస్తే మంత్రాలయం, ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. వరద కాలువ ద్వారా వచ్చిన నీనిఇ నిల్వ చేస్తే సుమారు 5 నుంచి 10 టీఎంసీల నీటిని ఉపయోగించుకోవచ్చున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే వరద కాలువను నిర్మించి పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామం చేస్తామన్నారు. ఎగువన వేదావతి ప్రాజెక్టు నిర్మించి వరదనీరు, వేదావతి నీటిని అనుసంధానం చేసి పచ్చని భూములుగా మార్చి రెండు పంటలకు సాగునీటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్పగౌడ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యదర్శి కొత్రేష్‌గౌడ్, వెంకటరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, టీయన్‌ఎస్‌ఎఫ రాష్ట్ర కార్యదర్శి శివమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజాబాబు, శివప్పగౌడ్, కావలి ఈరప్ప, ఓబులాపురం నరసింహులు, ఐటీడీపీ అధ్యక్షులు సల్మాన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10 మండలాల ఎంఇఓల నియామకం




**– ఇంచార్జీలుగా వున్న హెచ్‌ఎంల స్థానంలో ఎంఇఓల నియామకం**

**నంద్యాల విద్య, జూన్ 11, ప్రభాతవార్త ః** ఇటీవల రాష్ట్రంలో ఉపాధ్యాయుల ప్రధానోపాధ్యాయుల బదిలీలు జరిగాయి. అయా మండలాలకు హెచ్‌ఎంలుగా ఉన్నవారు బదిలీలు కావడంతో నూతనంగా ఎంఇఓలను నియమిస్తు కడప అర్జేడి ఎం వెంకటకృష్ణారెడ్డి ప్రతే ్యక ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు నంద్యాల జిల్లాలో కొలిమిగుండ్ల మండలంలో గతంలో ఉన్న జిలాని బాష సత్యసాయి జిల్లా తలుపుల గర్ల్‌హైస్కూల్‌కు బదిలీ కావడంతో ఆ స్థానంలో బనగానపల్లె ఎంఇఓ స్వరూపను ఇంచార్జీగా నియమించారు. కోవెలకుంట్ల ఎంఇఓగా తిమ్మారెడ్డి జూపాడుబంగ్లాకు బదిలీ కావడంతో ఆస్థానం కోవెలకుంట్ల గర్ల్స్ హైస్కూల్ హెచ్‌ఎం యశోధను ఇంచార్జీగా నియమించారు. జూపాడుబంగ్లా మండలానికి ఎంఇఓగా ఉన్న మోహన్ హిందూపూర్‌కు బదిలీ కావడంతో కోవెలకుంట్ల నుంచి వచ్చిన తిమ్మారెడ్డిని ఎంఇఓగా నియమించారు. సంజామల మండలం ఎంఇఓగా సక్రునాయక్ ఉండగా అతను కర్నూలుకు బదిలీ కావడంతో ఆస్థానంలో సంజామల గర్ల్స్ హైస్కూల్ హెచ్‌ఎం శివజ్యోతిని నియమించారు. కర్నూలు జిల్లాలో చిప్పగిరి ఎంఇఓగా ఆలూరు గర్ల్స్ హైస్కూల్ హెచ్‌ఎం చంద్రశేఖర్‌రాజును, ఆలూరు మండల ఎంఇఓగా రామాంజనేయులును కర్నూలు ఎంఇఓగా ప్రస్తుతం గొనెగండ్ల ఎంఇఓగా పనిచేస్తున్న వినోద్ కుమార్‌ను కౌతాళం ఎంఇఓగా, ఆధోని గర్ల్స్ హైస్కూల్ కోమలాదేవిని కృష్ణగిరి ఎంఇఓగా లొద్దిపల్లె హైస్కూల్ హెచ్‌ఎం విజయభాస్కర్‌ను, తుగ్గిలి ఎంఇగా జడ్పీహైస్కూల్ పాడేరు రామ వెంకటేశ్వర్లును నియమిస్తు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈమేరకు విధులు నిర్వహించాలని వెంకటకృష్ణారెడ్డి అదేశాల జారీచేశారు.

# విద్యార్థులు గ్రంథాలయం వచ్చి విజ్ఞానంపెంపొందించుకోవాలి

**– జెడ్పీటిసి పుల్యాల దివ్య**

**పగిద్యాల, జూన్ 11, ప్రభాతవార్త :** విరామసయంలో విద్యార్థులు గ్రంథాలయం వచ్చి విజ్ఞానం పెంపొందించుకోవాలనీ జెడ్పీటీసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాల శేషన్న అన్నారు. స్థానిక గ్రంథాలయంలో అదివారం వేసవి విజ్ఞాన శిభిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జెడ్పీటిసి పుల్యాల దివ్య, పెరుమాల శేషన్న మాట్లాడుతూ పాఠశాలకు వెళ్లేముందుగా కానీ అనంతరం కానీ సెలవు రోజుల్లో విద్యార్థులు సమయాన్ని వృదాచేయకుండా గ్రంథాలయంలో మీకు కావలసిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయనీ కావున చదువుకుని విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొని ఉన్నతస్థాయి రావాలన్నారు. సమయం వృధాచేయకుండా విద్యార్థులు వేసవి విజ్ఞాన శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల జెడ్పీటీసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాల శేషన్న విద్యార్థులను అభినందించారు. వారు విద్యార్థులకు పలు ప్రశ్నలు వేశారు. సమాదానం చెప్పడంతో విద్యార్థులను ప్రశంసించారు. గ్రంథాలయ అధికారిణి కరకల మద్దమ్మ మాట్లడుతూ ప్రతి సంవత్సరం మే 8వతేదీ నుండి జూన్ పాఠశాలలు ప్రారంభము అయ్యేంతవరకు విసవి విజ్ఞాన శిభిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రంథాలయం అనుబంధంగా విద్యార్థులకు క్రికెట్, క్యారమ్స్, మొదలగు అటల పోటీలను నిర్వహించి వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నామని గ్రంథాలయ అధికారిణి కరకల మద్దమ్మ అన్నారు. పరుగుపందెంలో ప్రథమ స్థానంలో నిలిచిన అరవిందు (9వతరగతి) ద్వితీయ స్థానంలో నిలిచిన లక్ష్మీనారాయణ (10వతరగతి) తృతీయ స్థానంలో నిలిచిన జి.జగన్ (8వతరగతి) క్యారమ్స్‌లో ప్రథమ స్థానంలో నిలచిన లక్ష్మీధర్ (7వతరగతి) ద్వితీయస్థానంలో నిలిచిన ఊహలత (6వతరగతి) తృతీయ స్థానంలో నిలిచిన జ్యోతి (6వతరగతి) వైకుంతపాళి మొదలగే అటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జెడ్పీటీసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాల శేషన్న చేతుల మీదుగా గ్రంథాలయ అధికారిణి కరకల మద్దమ్మ ప్రోత్సాహక బహుమతులను అందచేయించారు. ఈ కార్యక్రమంలో బి.మల్లేశ్వరరావు, జెడ్పీపాఠశాల, మోడల్‌స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల దీర్ఘకాలిక జబ్బులకు ఉచితంగా మందులు పంపిణి



**నంద్యాల హాస్పటల్, జూన్ 11, ప్రభాతవార్త ః** అసలే నడువలేని, కుర్చోలేని స్థితిలో వున్న దివ్యాంగులు ఎలాంటి పనులు చేసుకోలేని దివ్యాంగులకు మానవత్వంతో లయన్స్‌క్లబ్ అధ్వర్యలో ఉచితంగా మందులను పంపిణి చేస్తున్నట్లు దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ తెలిపారు. ఆదివారం దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో 20 మంది దివ్యాంగులకు రూ.10 వేలు విలువగల మందులను నెలవారి అవసరమైన మందులను ఉచితంగా పంపిణి చేశారు. లయన్స్‌క్లబ్ ప్రాంతీయ చైర్మన్ కశెట్టి చంద్రశేఖర్, కార్యదర్శి కూర ప్రసాద్, కోశాధికారి రత్నకుమార్, సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. సమాజంలో దివ్యాంగుల పట్ల ఏవరు చిన్నచూపు చూడకూడదని సమాజంలో వారు ఒక భాగమని పేర్కొన్నారు. దివ్యాంగులు కూడ నేటి సమాజంలో అనేక ఉన్నతమైన పదవుల్లో ఉన్నారని వారు సమాజాన్ని నడిపించే స్థాయిలో కూడ ఉండడం అభినందించదగ్గ విషయమన్నారు. దివ్యాంగులకు దీర్ఘకాలిక జబ్బులకు ప్రతినెల అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నామని భవిష్యత్తులో కూడ ఈకార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. సమావేశంలో దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేటి నుండి విద్యార్తులకు ఉచిత బస్సుపాస్‌లు

**కోవెలకుంట్ల, జూన్ 11,ప్రభాతవార్త :** పాటశాలలు పుర:ప్రారంభము నేటి నుండి అవుతున్న దృశ్య విద్యార్తులకు ఉచిత బస్సు పాస్‌లు ఇస్తున్నట్లు డియం తిరుపతయ్య చెప్పారు.ఈసందర్బముగా అయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేది నుండి 10వ తరగతి చదివే విద్యార్‌తలకు బస్ పాస్‌లు మంజూరు చేస్తునట్లు చెప్పారు.అలాగే 12 సంవత్సరాలబాలాకలకు 18సంవత్సరాల లోపు బాలబాలికలకు కూడా ఉచిత బస్సు పాస్ ఇస్తునట్లు చెప్పారు.అలాగే ఐటిఇఐ, పాలిటెక్నికల్ కోర్సులు చదివ వారిక కూడా సీజనల పాస్ ఇస్తునట్లు చెప్పారు.

# ఎస్‌సి,ఎస్‌టి కేసులో ముద్దాయిలు అరెస్టు

**మంత్రాలయం, జూన్ 11,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో గత కొన్నిరోజుల క్రితం జరిగిన ఏరువాక పౌర్ణమి వేడుకల్లో దళితులపై వాల్మీకులు దాడిచేసిన సంఘటన పాఠకులకు తెలిసిందే.కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు ఈ దాడిన పాల్గొన్న ఏడుమంది నిందితులను ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు సిఐ కుంచాల శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు.గ్రామానికి చెందిన అయ్యన్న,గాలెప్ప, నాగరాజు, వీరేష్,బాలచంద్రుడుతో పాటు మరో ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.మిగతా వారు ఎవరైనా ఈ దాడిలో పాల్గొన్నట్లు మా విచారణలో తేలితే వారిని కూడా రిమాండ్‌కు తరలిస్తామన్నారు.

# ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నత లక్ష్యాలు పేదలకు ఎంతో మేలు



**కర్నూలు విద్య, జూన్ 11, ప్రభాతవార్త ః** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నత లక్ష్యాలు పేదలకు ఎంతో మేలు చేస్తున్నాయని వైయస్‌ఆర్‌సీపీ వైద్య విభాగంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆదిమూలపు సతీష్ కొనియాడారు. వైయస్‌ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అదేశాల మేరకు ఆదివారం కర్నూలు నగరంలో మైపర్ ఫార మ్రసీ కళాశాల అభివృద్ధి పథంలో మన ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. డా.ఆదిమూలపు సతీష్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు వైయస్‌ఆర్‌సీపీ కర్నూలు, నంద్యాల జిల్లాల జోనల్ ఇంచార్జీ డా.హరికృష్ణారెడ్డి, డా.కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈసందర ్బంగా సతీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అలోచనల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ వైద్యరంగం అద్భుత ప్రగతి సాధించిందని చెప్పారు. గతంలో ఎన్నడు లేనివిధంగా భవిష్యత్తులోను సాధ్యం కాదనేలా విప్లవాత్మక మార్పులు తెచ్చారని అన్నారు. ఏపీలో వైద్య ఆరోగ్య రంగం అభివృద్ధికి రూ.16 వేల కోట్లకు పైగా ఖర్చుచేస్తున్నామన్నారు. కేంద్రం ప్రభుత్వం ప్రతి 5 వేల మందికి ఒక సబ్ సెంటర్ ఉండాలని చెబితే, ఏపీలో ప్రతి 2 వేల మంది జనాభాకు ఒక హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామీణ వైద్య విభాగం బలోపేతానికి 10,032 వైయస్‌ఆర్ హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆరోగ్య అసరా పథకం ద్వారా ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగులకు కోలుకునే సమయంలో రోజుకు రూ.225 నుంచి నెలకు రూ.5 వేల వరకు సిఎం జగన్ ఆర్థికసాయం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో డా.జ్ఞానేశ్వర్, వైసీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, కరూ ్నలు 17వ వార్డు ఇంచార్జీ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కడుమూరులో వీధిలైట్ల ఏర్పాటు

**మిడుతూరు, జూన్11, ప్రభాతవార్త ;** మండలంలోని కడుమూరు గ్రామంలో వీధిలైట్లను గ్రామ పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్, గ్రామ సర్పంచ్ జీవరత్నంలు ఏర్పాటు చేశారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో 25 వీధిలైట్లను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తెలిపారు. దీంతో గ్రామంలో దాదాపు వీధిలైట్ల సమస్య పరిష్కారమయ్యింది.



# ఉచిత జాబ్ ట్రైనింగ్ ప్రొగ్రాంకు ధరకాస్తుల ఆహ్వానం



**కర్నూలు విద్య, జూన్ 11, ప్రభాతవార్త ః** నిరుద్యోగ యువతి యువతకు మైపర్ ఫార్మసీ విద్యాసంస్థల అధ్వర్యంలో ఈనెల 30వ తేదిన ఉచిత జాబ్ ట్రైనింగ్ ప్రొగ్రాం నిర్వహిస్తున్నామని విద్యా సంస్థల డైరెక్టరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యవిభాగం ప్రధాన కార్యదర్శి డా.ఆదిమూలపు సతీష్ తెలిపారు. మైపర్ సంస్థ విక్రో బయోటిక్ కంపెనీ సహకారంతో ఉచిత జాబ్ ట్రైనింగ్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. విక్రోబయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, మైపర్ సంస్థ 60 రోజులు పాటు ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు డా.సతీష్ తెలిపారు. క్యూసి, క్యూఎ, జిఎంపి, క్యూఎంఎస్, ఆర్ఎ డిపార్టుమెంట్లలో శిక్షణ ఇస్తున ్నట్లు తెలిపారు. బిఎస్సీ, ఎంఎస్సీ, బి ఫార్మ, ఎం ఫార్మ, బిటెక్ కోర్సులు చదివిన వారు ఇందుకు అర్హులన్నారు. ఇందులో ఉదో ్యగం పొందితే ఏడాదికి రూ.2.4 లక్షల గౌరవ వేతనం ఉంటుందన్నారు. ట్రైనింగ్ అర్హత సాధించిన యువతి యువతులకు ప్రతిఒక్కరికి వందశాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 7330666762 నంబరును సంపద్రించాలన్నారు.

# మరమ్మతులు చేపట్టిన విద్యుత్ అధికారులు



**పత్తికొండ, జూన్11,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో నాలుగు స్తంభాల మండపం వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేపట్టారు.ఐరన్ పోల్ తొలగించి సిమెంట్ పోల్‌ను ఏర్పాటు చేశారు.విద్యుత్ ఏఈ నారాయణస్వామి నాయక్,ఏ1 కాంట్రాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేపట్టారు.వైరింగ్‌ను లూజు లేకుండా చేయడంతోపాటు తగినంత ఎత్తుకు లేపారు.ట్రాన్స్‌ఫార్మర్ వద్ద అన్ని కనెక్షన్లు ఏర్పాటు చేసి జేసీబీ ద్వారా ఐరన్‌పోల్‌ను తొలగించడం జరిగింది.పత్తికొండ పట్టణంలోని నడిబొడ్డును ఈ మరమ్మతు పనులు పట్టణ ప్రజలు,వినియోగదారులు అందరి సహాయ సహకారాలతో చేపట్టడం జరిగింది.మరమ్మతుల పనుల వల్ల పట్టణంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని చెప్పారు.ఏమైనా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు ఉంటే మళ్లీ వచ్చే శనివారం,ఆదివారాల్లో పరిష్కరిస్తామని విద్యుత్ అధికారులు తెలిపారు.ప్రజలు,వినియోగదారుల సహకారంతో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని విద్యుత్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గడప గడప నిదులతో పట్టణానికి మహర్దశ



**కోవెలకుంట్ల ,జూన్ 11,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగ ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వంలో కోవెలకుంట్ల పట్టణానికి మహర్దశ పట్టిందని ఉపసర్పంచు జిసిఅర సూర్యనారాయణరెడ్డి చెప్పారు. అదివారము పట్టణంలోని చౌడేశ్వరీ గుడి వద్ద నిర్మాణము చేపట్టనున్న సిసిరోడ్డును అయన పరిశీలించారు. ఈఐందర్బముగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏర్పాట్లు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం పల్లెకు వెలుగు నింపుతున్నాయని చెప్పారు. ప్రతి సచివాలయానికి రూ 20లక్షలు మంజూరు చేయడముతో అక్కడ పల్లెలు వెలుగు తున్నాయని చెప్పారు. అందులో బాగంగా పట్టణంలోని చౌడేశ్వరీ అలయం వద్ద ఎంతో కాలంగా సిసిరోడ్డు సరిగా లేక పోవడముతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడతున్నారని అందుకే గడప గడపకు మన ప్రభుత్వంలో అ రోడ్డు యంయల్‌ఎ కాటసానిరామిరెడ్డి నిదులు విడుదల చేయడము అ రోడ్డుకు మోక్షం లబించిందని చెప్పారు.

# గ్రంధాలయాలను ప్రతి ఒక్కరు సధ్వినియోగం చేసుకోవాలి



**నందికొట్కూరు, జూన్ 11,ప్రభాతవార్త:** గ్రంధాలయాలు జ్ఞాన సంపద కేంద్రాలు అని వాటిని అందరు సధ్వినియోగం చేసుకోవాలని పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి తెలిపారు. ఆదివారం గ్రంధాలయంలో వేసివి విజ్ఞాన శిబిరం ముగింపు సంధర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యరు. వేసవి విజ్ఞన శిబిరంలో భాగంగా విద్యార్థులకు వా ్యసరచన, చిత్రలేఖనం, ఆటల పోటీలు నిర్వహించారు. అందులో ప్రతిభ కనపరిచిన విజేతలకు వైస్ చైర్మన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారి ఎం.మురళీధర్, వైకాపా నాయకులు ఏ.రామక్రిష్ణ, రాజన్న, జి.వి.రాముడు, పాఠకులు, విద్యార్థులు పాలొ ్గన్నారు.

# కాన్పుల వార్డులో జనరేటర్ ఏర్పాటు చేయాలి

**నందికొట్కూరు, జూన్ 11,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలోని కాన్పుల వార్డులో జనరేటర్‌ను ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు వి.రఘురాంమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి పటేల్ సెంటర్‌లో ధర్నా చేశారు.. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఇటీవలే కోట్లాది రూపాయలతో ఆస్పత్రి అభివృద్ధి చేశారని, నిత్యం కరెంట్ పోతుండడం వలన కాన్పుల వార్డులో బాలింతలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పాలకులు, అధికారులు స్పంధించి జనరేటర్ ఏర్పాటు చేయాలని కోరారు. నెలనెల జరిగే అభివృద్ధి కమిటీ మీటింగ్‌లో చర్చించి వెంటనే జనరేటర్ పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు శంకర్‌నాయుడు, వీరస్వామి, హారిబాబు, ప్రసాద్, బషీర్.ఏఐఎస్‌ఎఫ్ నాయకులు వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



